కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :153 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | ఆదివారం 04-10-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

మల్లేష్ మైండ్ సెట్ మొత్తం దొంగతనాలే...



హైదరాబాద్, బొల్లారం ఆయుధాల చోరీ కేసుపై మల్కాజిగిరి కమిషనరేట్ సీపీ సుమతి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించి కీలక విషయాలు వెల్లడించారు. బెల్లా ఫామ్ రూల్స్ బ్రేక్ చేసి నిందితులు ఆయుధాలు చోరీ చేశారని అన్నారు. ఈ కేసును మల్కాజిగిరి, ఎస్ఓటీ, టాస్క్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేశామన్నారు. 11న మల్లేష్‌ను అదుపులోకి తీసుకున్నామని.. గన్ని బ్యాగ్స్‌లో ఉన్న గన్స్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మల్లేష్‌ను 10 రోజులు కస్టడీ తీసుకున్నామని, 10రోజుల పాటు విచారించామని అన్నారు. మేఘాలయాల, జమ్మూ, ఊటీలో 2025 వరకు చేసి మద్రాస్‌కి బదిలీ అయ్యాడన్నారు. మల్లేష్ పై అచ్చంపేటలో రెండు దొంగతనం కేసులు ఉన్నాయని తెలిపారు. గోల్డ్ షాపులు, బ్యాంకులకు కన్నం వేశాడని అన్నారు. మల్లేష్ మైండ్ సెట్ మొత్తం దొంగతనాలేనని చెప్పారు. 2022లో కలకత్తాలో సివిలియన్‌ను పరిచయం చేసుకున్నాడని చెప్పారు. బీర్ బార్ షా, అవి దే లను పరిచయం చేసుకున్నాడని అన్నారు. తరవాత కంట్రీ మేడ్ తపంచ గన్ తెచ్చుకున్నాడని చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత ఫ్లాట్ కొని ఇల్లు కడుతున్నాడని ఆయనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిపోయాక.. దొంగతనం చెయ్యాలని తమ్ముడితో కలిసి నిర్ణయించుకున్నాడని అన్నారు. భారీగా సంపాదించాలని, కోటీశ్వరుడు అవ్వాలనే దొంగతనం చేశాడన్నారు. మద్రాస్ రెజిమెంట్‌లో గతంలో పనిచేశాడని, స్నేహితుడు శేషుతో పాటు వినోద్ కోట్ ఇంచార్జ్, ప్రవీణ్‌తో పరిచయం పెంచుకున్నాడని చెప్పారు. డబ్బుల ఆశ చూపి ప్రవీణ్, వినోద్, శేషులను రంగంలోకి దింపారని అన్నారు. నిందితులు స్కూటీతో లోపలికి వెళ్ళి రాడ్‌తో తాళాలు పగలగొట్టి చోరీ చేశారని చెప్పారు. మల్లేష్ దొంగతనం చేసిన తరవాత... రండి పూర్తైంది.. అంటూ ప్రవీణ్ కి మెసేజ్ చేశాడన్నారు. మల్లేష్ వాట్సప్ కాల్స్, మిగతా కాల్స్ డేటా మొత్తం డిలీట్ చేశాడని, అన్ని ఎవిడెన్స్ తీసుకున్నామని తెలిపారు.మల్లేష్, వినోద్ తో కలిసి 14జులై నుండి 27 ఆగస్టు వరకు ఒకే లొకేషన్ లో ఉన్నారని అన్నారు. శేషు పాకిస్తాన్ సోషల్ మీడియా అకౌంట్స్ ఫాలో అవుతున్నాడని, కోట్ ఇంచార్జ్ వినోద్ సీసీ కెమెరా, సెంట్రింగ్ డ్యూటీ, అన్ని తెలుసుకుంటాడని తెలిపారు. వినోద్ రెగ్యులర్ టైమ్ కంటే ముందే విజిటింగ్ చేస్తాడని చెప్పారు. అందరూ కలిసి ఒకే స్థలంలో ఉన్నారని వెల్లడించారు. మల్లేష్ నుండి వినోద్ లక్ష రూపాయలు ఫుడ్ బాల్ గ్రౌండ్ లో తీసుకున్నాడని చెప్పారు. వినోద్ ఒక పిస్టల్ పోయిందని ఫిర్యాదు చేశాడని, అప్పుడే ప్రవీణ్ పాత్ర కూడా ఇందులో ఉందని అర్థమైందన్నారు. ఈ కేసులో ఆయన పాత్ర ముఖ్యమైనదని చెప్పారు. అవి దే పైన కూడా చాలా కేసులు ఉన్నాయన్నారు. ఆర్మీ వెపన్స్ చోరీకి స్కెచ్ వేసింది మల్లేష్, మల్లికార్జున, నిరంజన్ అని తెలిపారు. ఈ కేసులో ఎక్కడా ఉగ్రకోణం లేదని సీపీ స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో పోటీపై అక్బరుద్దీన్ సంచలన వ్యాఖ్యలు!



హైదరాబాద్, పాతబస్తీ రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానో లేదో తెలియదని, ప్రస్తుతానికి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదని ఆయన శుక్రవారం రాత్రి బండ్లగూడ లోని ఫాతిమా కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ ఓవైసీ తన వ్యక్తిగత జీవితం, విద్యాభ్యాసం, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా తన వయస్సును ప్రస్తావిస్తూ.. "నేను ముసలోడిని అయిపోయాను. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు. అసలు పోటీ చేయాలనే ఆలోచన కూడా లేదు... చేయను అంటూ వ్యాఖ్యానించారు.

12వ తరగతి చదివినా.. ముఖ్యమంత్రి సమాధానం చెప్పే స్థాయికి ఎదిగా

తాను కేవలం 12వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నానని అక్బరుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. అయితే విద్యాపరంగా తన చదువు అక్కడితోనే ఆగిపోయినప్పటికీ, రాజకీయాల్లో ప్రజా సమస్యలపై తన గొంతును బలంగా వినిపించే స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. "నేను 12వ తరగతి చదువుకున్నాను. కానీ నేను ఏం మాట్లాడినా ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన స్థాయికి ఎదిగాను" అంటూ తన రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించేలా తన అనుభవాలను వారితో పంచుకున్నారు.

అక్బరుద్దీన్ స్థానంలో కొత్త నేత ఎవరు?

అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల్లో ముఖ్యంగా వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలన్న సంకేతాలపైనే రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పాతబస్తీ రాజకీయాల్లో ఆయనకు ఉన్న ప్రత్యేక స్థానం, ఎంఐఎంలో ఆయన పాత్ర నేపథ్యంలో ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒకవేళ ఆయన ఎన్నికల బరిలో నిలవకపోతే, ఆయన స్థానంలో పార్టీ ఎవరికి అవకాశం కల్పిస్తుంది? కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తుందా? అనే అంశాలపై రాజకీయ పరిశీలకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయననే అంశంపై అక్బరుద్దీన్ ఇప్పటివరకు చేసిన వ్యాఖ్యలే అందుబాటులో ఉన్నాయి.ఎన్నికల సమయానికి ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? లేక రాజకీయాలకు కొత్త తరానికి అవకాశం కల్పిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. వచ్చే ఎన్నికల్లో నిజం గానే అక్బరుద్దీన్ తప్పుకున్నట్లయితే అతని కుమారుడు నూరుద్దీన్ ఓవైసీ ని చాంద్రాయణ గుట్ట నుంచి బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా, ఒకే వేదికపై తన వయస్సు, రాజకీయ భవిష్యత్తు, విద్యాభ్యాసం గురించి అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు పాతబస్తీ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసాయి.

విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి: కూనంనేని



హైదరాబాద్: ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను వాడుకోవడంలో విపక్షాలు విఫలం అని అన్నారు. ఖమ్మంలోని సాంబశివరావు రేవంత్ సర్కార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఓ మంత్రి పావులు కదుపుతున్నారని, విద్యారంగంపై సిఎం రేవంత్ రెడ్డి దృష్టిసారిస్తున్నా..అది హైదరాబాద్ కే పరిమితమవుతోందని విమర్శించారు. పొత్తులో తమరు వారికి ఇచ్చింది ఒక్క సీటని, తాము కాంగ్రెస్ కు ఇచ్చింది ఎన్నో అని తెలియజేశారు. పొత్తు ఉన్నప్పుడు కొత్తగూడెం సీటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎందుకు వర్తిస్తుంది? అని కూనంనేని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, సంక్షేమ పథకాల అమలులో..అర్హులకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరలేదని, ఉన్న బడ్జెట్ ను కూడా సక్రమంగా ఖర్చు పెట్టలేకపోతున్నారని సాంబశివరావు ఎద్దేవా చేశారు.

22-ఎ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..



హైదరాబాద్, అక్టోబర్ 3: తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నాలా అనుమతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమమైంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెమో నెం. 48062/ULC/A1/2026 ద్వారా జారీ అయిన ఈ ఉత్తర్వుల ద్వారా.. నాలా రుసుము చెల్లించి అర్హత ఉన్న భూములను రిజిస్టర్ చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జీవో 118, జీవో 76, ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు పలు ఉత్తర్వులు జారీ చేయగా, తాజాగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న 22-ఎ ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతినిచ్చారు.ఈ నిర్ణయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి చిత్తశుద్ధితో అమలు చేయాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్‌సీ , నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సంస్కరణల అమలుపై రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని.. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట కాలపరిమితిలోగా సేవలు అందించాలని ఆయన తేల్చిచెప్పారు.

ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి తల్లి ఆత్మహత్య

వికారాబాద్,మాటుగూడలో కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం భర్త రాజుతో గొడవ పడి కూతురు జనశ్రీ (8), కుమారుడు సాకేత్ (4)లను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయి సోమనుర్తి శివారులోని వ్యవసాయ బావిలో దూకి శవమై భార్య మమత (30) కనిపించింది. ఇద్దరి మృతదేహాలను బయటకు తీయగా, సాకేత్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

పిల్లలను తప్పుబట్టొద్దు.. అండగా నిలవాలి



హైదరాబాద్, డిజిటల్ వేదికలపై పిల్లలు ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాల బారిన పడకుండా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. పిల్లల భద్రత, సంరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. న్యాయ సేవల సంస్థల కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.హైదరాబాద్‌లో జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 'డిజిటల్ వేదికలపై పిల్లలకు రక్షణ, సులభంగా న్యాయం అందించడం.. ఆన్‌లైన్ లైంగిక వేధింపులను అరికట్టడం, పిల్లలకు అనుకూలమైన న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం' అనే ఇతివృత్తంతో దక్షిణాది ప్రాంతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఓఓఓఓ దేశవ్యాప్తంగా న్యాయ సేవలు, లోక్ అదాలత్‌లు, పిల్లల రక్షణకు సంబంధించిన న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

పిల్లల రక్షణకు అనేక వ్యవస్థలు

మహిళలు, పిల్లల రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. పోలీసులు, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయ సేవల సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. భరోసా కేంద్రాల్లో మహిళలు, పిల్లలకు ఒకే చోట పోలీసు సహాయం, వైద్య సేవలు, న్యాయ సహాయం, కౌన్సెలింగ్ అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సైబర్ ల్యాబ్‌లు.. 'సైబర్ అంబాసిడర్లు'

పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం పోలీసు శాఖలోని విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఓఓజు-భరోసా సైబర్ ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. జఎఎఓజు=యాప్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులనే సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దే.. తోటి విద్యార్థులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత ఆధారంగా సైబర్ నేరాల నియంత్రణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రస్తావించింది.

3 వేల మందికి శిక్షణ

బాధిత పిల్లలకు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కల్పించే వరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. TGSLSA, పాఠశాల విద్యాశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని.. దీని ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు 3,000 మందికిపైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు సీఎం వెల్లడించారు.

తల్లిదండ్రులూ భాగస్వాములు కావాలి

పిల్లలు సైబర్ నేరాల వలలో పడకుండా తల్లిదండ్రులను కూడా అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పిల్లలు ఆన్‌లైన్ వేధింపులకు గురైనప్పుడు వారిని తప్పుబట్టకుండా.. సమస్యను అర్థం చేసుకుని అండగా నిలవాలని అన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, పిల్లల సహాయం కోసం 1098 నంబర్లను గుర్తుంచుకోవాలని సూచించారు.

'న్యాయం అంటే శిక్ష మాత్రమే కాదు'

న్యాయం అంటే నేరస్తుడికి శిక్ష పడటంతో మాత్రమే పూర్తికాదని రేవంత్‌రెడ్డి అన్నారు. బాధితుడి జీవితాన్ని తిరిగి నిలబెట్టడం, గౌరవాన్ని పునరుద్ధరించడం కూడా న్యాయంలో భాగమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు కోల్పోయిన బాల్యాన్ని తిరిగి అందించడమే నిజమైన న్యాయమని అన్నారు. పిల్లల రక్షణకు సంబంధించిన న్యాయ సేవల ప్రాధికార సంస్థల కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. సదస్సులో జరిగే చర్చలు, సూచనలు, సిఫారసులు దేశవ్యాప్తంగా పిల్లల రక్షణకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పలువురు న్యాయమూర్తుల హాజరు

ఈ సదస్సులో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఓఓఓఓ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ విక్రమ్‌నాథ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మహదేవన్, జస్టిస్ అలోక్ అరాధే తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, TGSLSA ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, TGSLSA ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.సామ్ కోషి సహా పలువురు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఓ+ఓఓఓ అధికారిక వెబ్‌సైట్‌లో జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్యాట్రన్ ఇన్ చీఫ్‌గా, జస్టిస్ పి.సామ్ కోషి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నమోదయ్యారు.

సెల్ఫ్ గోల్ రాజకీయంతో రేవంత్



హైదరాబాద్, అక్టోబరు 3 ,కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలను సరికొత్త కోణంలో ప్రమాదకరమైన ప్రయోగానికి తెరలేపింది. భారతీయ జనతా పార్టీ సుదీర్ఘకాలంగా నిర్మించుకుంటూ వస్తున్న హిందూత్వ ఓటు బ్యాంకుకు విరుగుడు కనిపెట్టే ఆత్రుతలో కాంగ్రెస్ నాయకత్వం సరికొత్త వివాదాలకు ఆజ్యం పోస్తోంది. గతంలో పార్లమెంట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భగవాన్ శివుడి చిత్రాన్ని ప్రదర్శిస్తూ ప్రసంగించిన బాటలోనే.. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా ఆర్య-ద్రావిడ వాదాన్ని, శైవం-వైష్ణవం పేరిట దేవుళ్లకే వర్గ విభజన ఆపాదిస్తూ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి.రాముడు ధనికుల దేవుడు-శివుడు పేదల దేవుడు.. ఉత్తరాది వారు ఆర్యులు, దేవుడిగా రాముడిని కొలిస్తే.. దక్షిణాది వారమైన మేము ద్రావిడులం, శివుడిని ఆరాధిస్తాం.. బీజేపీ రాముడిని హైజాక్ చేసింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి, హిందూ దైవ కుటుంబంలో అత్యంత ప్రధానమైన శ్రీరాముడు, పరమశివుడి మధ్య పేద, ధనిక అంతరాలను సృష్టించడం విపరీతమైన విమర్శలకు దారితీసింది. ప్రాంతీయంగా ద్రావిడ వాదాన్ని ఎత్తుకుంటూనే, దైవ భావనకు కూడా వర్గ పోరాటం రంగు పులమడం కాంగ్రెస్ అనుసరిస్తున్న నూతన రాజకీయ విభజన వ్యూహానికి నిదర్శనమని భావిస్తున్నారు.హిందూ సమాజంలో చారిత్రకంగా అనేక సంప్రదాయాలు ఉన్నప్పటికీ, రాముడు, శివుడు అనే వ్యత్యాసాలు లేకుండా హరిహరులు గా కలిసి ఆరాధించే సంస్కృతి భారత్‌లో ఉంది. ముఖ్యంగా తెలంగాణలోనే భద్రాచలం శ్రీరాముడిని దక్షిణ అయోధ్య గా, వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దక్షిణ కాశీ గా సమానంగా పూజిస్తారు. ఇటువంటి పుణ్యక్షేత్రాలు ఉన్న ప్రాంతానికి చెందిన నేతలే.. రాజకీయ ప్రయోజనాల కోసం



సంపాదకీయం

ఆదివారం 04-10-2026

కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అమెరికా వెళ్లాలి.. డాలర్ డ్రీమ్స్ నెరవేర్చుకోవాలి' అని భారత్‌లోని సగటు యువతలో చాలామంది ఆశపడుతూ ఉంటారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ అక్కడి విదేశీ విద్యార్థులు, యువత ఆశలపై నీళ్లు చల్లడం ప్రారంభించారు.ఒకప్పుడు ఇంజినీరింగ్ పూర్తయిందంటే అమెరికాలో ఓ.. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం. ఇదే లక్ష్యంగా వేలాది మంది విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు, అక్కడి ఉద్యోగ మార్కెట్‌లో అనిశ్చితి, విదేశీ విద్యపై పెరుగుతున్న ఖర్చులు.. ఇవన్నీ విద్యార్థులను మరోసారి ఆలోచించేలా చేస్తున్నాయి.ఇంజినీరింగ్ విద్యార్థుల్లో కొంతకాలంగా కనిపిస్తున్న కొత్త ట్రెండ్ ఇదే. గతంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను ఒక ఆప్షన్‌గా మాత్రమే చూసిన విద్యార్థులు.. ఇప్పుడు దానినే మొదటి ప్రాధాన్యతగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది.అమెరికాలో ఓ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి వెళ్లడం కంటే.. స్వదేశంలోనే ఉద్యోగం సంపాదించి రెండుమూడేళ్లు అనుభవం పొందితే ఎలా ఉంటుందనే ఆలోచన పెరుగుతోంది. ముఖ్యంగా కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉండటం, ఉద్యోగ భద్రత ఉండటం విద్యార్థులను క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వైపు మళ్లిస్తోంది.ఈ మార్పు విద్యార్థుల ఆలోచనల్లోనే కాదు.. ఇంజినీరింగ్ కాలేజీల్లోనూ కనిపిస్తోంది. గతంలో చివరి ఏడాదిలో ప్లేస్‌మెంట్ కోసం సిద్ధమయ్యే విద్యార్థులు.. ఇప్పుడు రెండో సంవత్సరం నుంచే కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్న్‌షిప్ ప్రివరేషన్‌పై దృష్టి పెడుతున్నారు.క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు ముందుగానే రిజిస్టర్ చేసుకుంటున్నారు. విదేశీ విద్యకు వెళ్లే ముందు ఉద్యోగం దొరికితే.. ఆ తర్వాత పరిస్థితులను బట్టి తదుపరి నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు.కానీ ఇక్కడా సవాళ్లు తప్పడం లేదు!విద్యార్థులు క్యాంపస్ ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నప్పటికీ.. రిక్రూట్‌మెంట్ మార్కెట్ మాత్రం అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. గత మూడేళ్లలో అనేక కాలేజీల్లో క్యాంపస్‌కు వచ్చే కంపెనీల సంఖ్య తగ్గినట్లు విద్యాసంస్థలు చెబుతున్నాయి.ఒకప్పుడు కొన్ని కాలేజీలకు 50 నుంచి 80 వరకు కంపెనీలు వచ్చేవని, ప్రస్తుతం కొన్ని చోట్ల ఆ సంఖ్య 20 నుంచి 30కి పడిపోయిందని చెబుతున్నారు. దీంతో ఉద్యోగం కావాలనే డిమాండ్ పెరుగుతున్న సమయంలో.. ఉద్యోగ అవకాశాల సంఖ్య మాత్రం తగ్గడం విద్యార్థులకు మరో సవాలుగా మారుతోంది.క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మరో సమస్య కూడా విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని కంపెనీలు విద్యార్థులను ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చినప్పటికీ.. వెంటనే ఉద్యోగంలోకి తీసుకోకుండా నెలల తరబడి జాయినింగ్‌ను వాయిదా వేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి.దీంతో ఉద్యోగం వచ్చిందనే సంతోషం ఉన్నా.. వాస్తవంగా ఎప్పుడు పని ప్రారంభిస్తామనే అనిశ్చితి విద్యార్థులను వెంటాడుతోంది. కొన్ని ప్రముఖ విద్యాసంస్థల్లోనూ ఇలాంటి ఆలస్యాలపై కంపెనీలకు సంబంధించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉండటం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.అయితే విద్యార్థులు పూర్తిగా అమెరికా కలను వదులుకున్నారని చెప్పలేం. విదేశాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఇంకా ఉంది. కానీ 'ముందు ఉద్యోగం.. తర్వాత విదేశీ ప్రయాణం' అనే వ్యూహం మాత్రం బలపడుతోంది.ఇండియాలో రెండుమూడేళ్లు పనిచేసి అనుభవం సంపాదించిన తర్వాత అమెరికా లేదా ఇతర దేశాలకు వెళ్లాలని కొందరు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రారంభంలో జీతం తక్కువగా ఉన్నా.. చేతిలో ఉద్యోగం, అనుభవం ఉండటం వల్ల భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవడం సులభమవుతుందని వారు భావిస్తున్నారు.ఒకప్పుడు విదేశీ విద్య అంటే అధిక జీతం, అమెరికా ఉద్యోగం, సెటిల్‌మెంట్ అనే కల కనిపించేది. ఇప్పుడు విద్యార్థులు రిస్క్, ఖర్చు, వీసా, ఉద్యోగ భద్రత వంటి అంశాలను కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు.అందుకే అమెరికా వెళ్లడమే కెరీర్ విజయానికి ఏకైక మార్గం కాదనే భావన బలపడుతోంది. స్వదేశంలోనే మొదటి ఉద్యోగం సంపాదించి.. నైపుణ్యాలు పెంచుకుని.. అనుభవంతో తర్వాత విదేశీ అవకాశాలను పరిశీలించడం కొత్త కెరీర్ వ్యూహంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.హెచ్-1బీ వీసా చార్జీలు అనూహ్యంగా పెంచడమే కాక, విద్యార్థి వీసాలపై వచ్చే వారిపై కఠిన నిబంధనలు విధించారు. దీంతో అక్కడ ఉంటున్న ఇండియన్స్ సహా ఇతర దేశస్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గడమే కాక, ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది.హెచ్-1బీ వీసా కింద నియామకాలు తగ్గించి స్థానికులనే నియమించుకోవడం మెల్లిగా ప్రారంభించాయి. డాలర్ల సంపాదన లక్ష్యానికి ట్రంప్ దెబ్బకొట్టడంతో అమెరికాకు వెళ్లే భారత విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పోనీ ఎలాగోలా వెళ్దామని దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది విద్యార్థుల వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసాల తిరస్కరణ డాటాను పరిశీలిస్తే.. ప్రాంతాల వారీగా వాటిలో అసమానతలు పెరుగుతున్నాయన్న విషయం వెల్లడవుతున్నది. దీనివల్ల అమెరికాలో విద్యావకాశాలు యోగ్యత, ప్రతిభ కంటే భౌగోళిక పరిస్థితుల వల్లే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.అమెరికా విద్యావకాశాల విషయంలో ప్రాంతీయఅంతరం పెరుగుతున్నదని ఒక నివేదిక వెల్లడించింది. భారత దేశం సహా పాకిస్థాన్, నేపాల్, ఫిలిప్పీన్స్, కెన్యా, బ్రెజిల్, మెక్సికో, వియత్నాం, అర్జెంటీనా లాంటి గ్లోబల్ సౌత్ దేశాల నుంచి వచ్చే విద్యార్థి వీసా దరఖాస్తుదారులు, యూరప్, ఉత్తర అమెరికా నుంచి వచ్చే వారితో పోలిస్తే అధిక తిరస్కరణను ఎదుర్కొంటున్నారు.భారత స్టూడెంట్ల వీసా తిరస్కరణ ఇలా2023-36%, 2024-53%, 2025-61% 2025 ఫిబ్రవరి నాటికి అమెరికాలో 3,78,787 మంది మన విద్యార్థులు ఉండగా, 2026 ఫిబ్రవరి నాటికి ఆ సంఖ్య 3,52,644కు తగ్గిపోయింది.మొత్తంగా చూస్తే.. అమెరికా కలకు పూర్తిగా తెరపడకపోయినా, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రాధాన్యతలు మాత్రం మారుతున్నాయి. విదేశీ విద్య కోసం భారీ రిస్క్ తీసుకోవడం కంటే.. ముందుగా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా కెరీర్‌కు బలమైన పునాది వేసుకోవడానికే కొత్త తరం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.

ఇక సౌదీ ఆపరేషన్.. హౌతీలే టార్గెట్

రియాద్ , మధ్యప్రాచ్యంలో యుద్ధ మంటలు ఆరిపోకముందే మరో కొత్త అగ్గి రాజుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఇరాన్ మద్దతుతో యెమెన్‌లో బలపడిన హౌతీ తిరుగుబాటుదారులపై సౌదీ అరేబియా మరోసారి సైనిక చర్యకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కీలకమైన బాబ్ ఎల్ మండెబ్ జలసంధిను తిరిగి తమ నియంత్రణలోకి తీసుకురావడమే లక్ష్యంగా రియాద్ భారీ ఆపరేషన్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రాంతీయ, పాశ్చాత్య అధికారులు వెల్లడించారు. ఈ ఆపరేషన్ రాబోయే వారాల్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భూభాగంలో ప్రధాన పోరాటాన్ని యెమెన్ బలగాలే నిర్వహించనున్నాయి. వాటికి సౌదీ వైమానిక దాడులు, ఇతర సైనిక సహకారం అందించనున్నట్లు తెలుస్తోంది.

రెండు మార్గాల్లో దాడి ప్రణాళిక

హౌతీలపై సౌదీ అరేబియా రెండు రకాల సైనిక చర్యలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒకటి.. బాబ్ ఎల్ మండెబ్ చుట్టుపక్కల తీర ప్రాంతానికే పరిమితమైన దాడి. రెండోది.. మరింత విస్తృతమైన ఆపరేషన్. బాబ్ ఎల్ మండెబ్‌తో పాటు అల్-బైదా, మారిబ్, తైజ్, అల్-జౌఫ్ ప్రాంతాల్లో ఒకేసారి సమన్వయ దాడులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించడం. ఆపరేషన్ స్థాయిని బట్టి లక్ష మందికి పైగా యెమెన్ సైనికులను రంగంలోకి దించే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. దాడి ఎప్పుడు మొదలవుతుందన్న దానిపై స్పష్టత లేదు. కొందరి అంచనా ప్రకారం వారం రోజుల్లోనే చర్య ప్రారంభం కావచ్చు. మరికొందరు మాత్రం నవంబర్ ప్రారంభంలో జరిగే అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాతే ఆపరేషన్ మొదలయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.

బాబ్ ఎల్ మండెబ్.. కీలకం

ఎర్ర సముద్రానికి దక్షిణ ద్వారం లాంటి ప్రాంతమే బాబ్ ఎల్ మండెబ్ జలసంధి. మధ్యధరా సముద్రాన్ని ఆసియాతో కలిపే కీలక సముద్ర వాణిజ్య మార్గాల్లో ఇది ఒకటి. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి దాదాపు మూసుకుపోయిన పరిస్థితుల్లో.. అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు బాబ్ ఎల్ మండెబ్ ప్రాధాన్యం మరింత పెరిగింది. ఇటీవల హౌతీలు తీర ప్రాంతం వెంట వేగంగా ముందుకు సాగి బాబ్ ఎల్ మండెబ్‌పై పట్టు సాధించడంతో రియాద్‌లో ఆందోళన పెరిగినట్లు సమాచారం. ఈ జలసంధి తమ చేతుల్లో ఉన్నంతకాలం హౌతీలతో కొత్తగా శాంతి చర్చలు జరపడం సౌదీకి కష్టమని ఆ దేశం భావిస్తున్నట్లు పాశ్చాత్య దౌత్యవేత్తలు, గల్ఫ్ అధికారులు చెబుతున్నారు.

2015 నాటి యుద్ధం మళ్లీ?

యెమెన్ అంతర్యుద్ధంలో సౌదీ అరేబియా 2015లో నేరుగా రంగంలోకి దిగింది. అప్పట్లో అరబ్ సంకీర్ణ కూటమికి నాయకత్వం వహిస్తూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వానికి మద్దతుగా హౌతీలపై పోరాడింది. 2022లో కుదిరిన కాల్పుల విరమణ చాలా వరకు కొనసాగింది. అయితే ఇరాన్ యుద్ధం ప్రభావం యెమెన్‌కూ వ్యాపించడంతో పరిస్థితి మళ్లీ మారింది.హౌతీలు సౌదీ నౌకా రవాణా, చమురు మౌలిక వసతులపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేయడం ప్రారంభించారు.దీంతో రియాద్ మరోసారి సైనిక చర్య వైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

అమెరికా నేరుగా యుద్ధంలోకి వస్తుందా?

సౌదీ అరేబియాకు అమెరికా ఇప్పటికే నిఘా సమాచారాన్ని అందిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా లక్ష్యాల గుర్తింపు, సౌదీ వైమానిక దాడులకు అవసరమైన సమాచారాన్ని అమెరికా అందిస్తున్నట్లు ఓ పాశ్చాత్య దౌత్యవేత్త వెల్లడించారు.అయితే అమెరికా నేరుగా యుద్ధంలో పాల్గొనే అవకాశం మాత్రం ప్రస్తుతానికి కనిపించడం లేదు.సౌదీ పాలకుడు మహ్మద్ బిన్ సల్మాన్ నేరుగా వైమానిక దాడులు వంటి సైనిక సహాయం కోరినప్పటికీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ అభ్యర్థనలను తిరస్కరించినట్లు గతంలో రాయిటర్స్ పేర్కొంది.అంటే.. సౌదీ పోరాటం చేస్తే అమెరికా సమాచారం, సాంకేతిక సహకారం అందించొచ్చు కానీ ప్రత్యక్ష యుద్ధ పాత్ర పరిమితంగానే ఉండే అవకాశం కనిపిస్తోంది.

పాక్ నుంచి సైనిక సామగ్రి

సౌదీకి పాకిస్థాన్ కూడా సైనిక సహకారం అందిస్తోంది. గత నెల సౌదీ, పాకిస్థాన్‌లు సంయుక్త రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి.పాకిస్థాన్ నాలుగు కార్గో విమానాల్లో వాయు రక్షణ వ్యవస్థలు, తేలికపాటి ఫిరంగులు, డ్రోన్లు, డ్రోన్ నిరోధక వ్యవస్థలను యెమెన్‌లోని సౌదీ మద్దతు ప్రభుత్వ కేంద్రం అడెన్‌కు తరలించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ అధికారి సమాచారం. సౌదీ సైనికులతో కలిసి పాకిస్థాన్ సైనిక సలహాదారులు కూడా యెమెన్ బలగాలకు సహకరిస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్ సైనికులను యెమెన్‌లో నేరుగా యుద్ధానికి పంపే విషయంలో ఇస్లామాబాద్ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఓ పాకిస్థాన్ అధికారి స్పష్టం చేశారు.



30-40 వేల పాక్ సైనికులు?

సౌదీ అరేబియా భూభాగాన్ని కాపాడటం, డ్రోన్లు, క్షిపణులను అడ్డుకోవడంలో సహకరించేందుకు 30 వేల నుంచి 40 వేల మంది వరకు పాకిస్థాన్ సైనికులు సౌదీలో ఉన్నట్లు ఓ పాకిస్థాన్ అధికారి వెల్లడించారు. వీరు దశలవారీగా గత ఏడాది నుంచే సౌదీకి చేరుతున్నారని.. ఇటీవలి ఉద్రిక్తతల నేపథ్యంలో మరికొంతమంది వచ్చారని తెలిపారు.టర్కీ కూడా సౌదీకి సైనిక సామగ్రి అందిస్తోంది. గతంలో సౌదీ కొనుగోలు చేసిన టర్కీ డ్రోన్లను యెమెన్‌లో ఉపయోగిస్తున్నట్లు సమాచారం.ఫ్రెన్స్ కూడా సౌదీకి రక్షణ వ్యవస్థలు, సైనికులను పంపనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా ఎర్ర సముద్రంలోని యన్బు పోర్టు నగర రక్షణకు ఈ సహకారం ఉపయోగపడనుంది.

సౌదీకి అసలు భయం ఇదే..

హౌతీలపై కొత్త దాడి ప్రారంభిస్తే.. ప్రతిగా సౌదీ చమురు క్షేత్రాలు, మౌలిక వసతులపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిగే అవకాశం రియాద్‌ను కలవరపెడుతోంది.అందుకే కొత్త సైనిక ఆపరేషన్‌తో పాటు తమ చమురు మౌలిక వసతులకు రక్షణ కల్పించే ఏర్పాట్లపైనా సౌదీ దృష్టి పెట్టింది.ఇప్పటికే పలువురు మిత్రదేశాలను రక్షణ వ్యవస్థల కోసం సౌదీ సంప్రదించినట్లు ప్రాంతీయ అధికారులు చెబుతున్నారు.

యెమెన్ బలగాలే కీలకం

భారీ సైనిక సామగ్రి, విదేశీ సహకారం ఉన్నా.. నేలపై పోరాటం మాత్రం యెమెన్ బలగాలకే ప్రధానంగా అప్పగించాల్సి ఉంటుంది.ఇక్కడే సౌదీకి మరో సవాలు ఎదురవుతోంది. హౌతీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న యెమెన్ వర్గాలు ఇప్పటికీ ఒక్క తాటిపై లేవు.సౌదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గతంలో ఆయుధాలు, శిక్షణ అందించిన వివిధ యెమెన్ సాయుధ వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.యెమెన్ విశ్లేషకుడు మహ్మద్ అల్‌బాషా ప్రకారం.. దీర్ఘకాలికంగా, సమన్వయంతో జరిగే భారీ దాడిని ఎదుర్కొనేంతగా హౌతీ వ్యతిరేక బలగాలు ఇప్పటికీ పూర్తిగా సిద్ధంగా లేవు.గత శీతాకాలంలోనూ యెమెన్‌లోని దక్షిణాది యోధులు తూర్పు ప్రాంతంలో భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడం, ప్రత్యేక దేశంగా విడిపోవాలన్న ప్రకటనలు చేయడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేశాయి.

ముందున్నది అసలు పరీక్షే..

సౌదీ అరేబియా మళ్లీ యెమెన్‌లో సైనిక చర్యకు దిగితే.. ఈసారి లక్ష్యం కేవలం హౌతీలను ఓడించడం మాత్రమే కాకుండా బాబ్ ఎల్ మండెబ్‌పై నియంత్రణను తిరిగి సాధించడంగా కనిపిస్తోంది. భూభాగంలో పోరాడే స్థానిక బలగాల సామర్థ్యంపైనే ఆపరేషన్ ఫలితం ఆధారపడి ఉంటుందని సౌదీ రాజకీయ విశ్లేషకుడు అలీ షిహాబీ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షణాత్మక ధోరణిలో ఉన్న బలగాలు ఇకపై దాడికి వెళ్లే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇరాన్ యుద్ధం.. హోర్ముజ్ మూసివేత.. ఎర్ర సముద్రంలో హౌతీల ఆధిపత్యం.. ఇప్పుడు బాబ్ ఎల్ మండెబ్ కోసం సౌదీ సన్నద్ధత..మధ్యప్రాచ్యంలో ఒక యుద్ధం ముగిసేలోపే మరో సముద్ర మార్గం యుద్ధభూమిగా మారుతుందా?రాబోయే వారాల్లో సౌదీ అరేబియా తీసుకునే నిర్ణయం దీనికి సమాధానం చెప్పనుంది.

అమెరికా హెచ్-1బీ వీసాలను పూర్తిగా రద్దు చేస్తుందా?



న్యూఢిల్లీ,అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయ ఐటీ నిపుణులకు హెచ్-1బీ (H-1B) వీసా ఒక ప్రధాన మార్గం. అయితే, ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ వీసాలపై ఆంక్షలు కఠినతరం కావడం, ఇటీవల వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ "హెచ్-1బీ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది" అని వ్యాఖ్యానించడంతో భారతీయుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది.హెచ్-1బీ వీసాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే చాలా కఠినంగా ఉన్నారు. తాజాగా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అసలు ఆ వీసాల వ్యవస్థనే ఎత్తివేయాలని అంటున్నారు. అదే జరిగితే భారతీయులకు మరింత గడ్డు కాలం తప్పదా? అనే ఆందోళన ప్రతి ఒక్కరిలో ఉంది.అసలు అమెరికా హెచ్-1బీ వీసాలను పూర్తిగా నిలిపివేస్తుందా? భవిష్యత్తులో భారతీయులకు ఎటువంటి పరిణామాలు ఎదురుకానున్నాయి? వీసాల రద్దు ప్రతిపాదనల వెనుక నిజంఅమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌ను పూర్తిగా రద్దు చేయడం లేదు. ఎందుకంటే, హెచ్-1బీ అనేది అమెరికా కాంగ్రెస్ చట్టం ద్వారా ఏర్పడిన వ్యవస్థ; దాన్ని పూర్తిగా ఎత్తివేయాలంటే చట్టసభల ఆమోదం తప్పనిసరి. అయితే, ట్రంప్ సర్కార్ వీసా రద్దుకు బదులుగా కఠినమైన సంస్కరణలు, నిబంధనల ద్వారా వ్యవస్థను ప్రక్షాళన చేస్తోంది.రూ. 100,000 డాలర్ల రుసుము ప్రతిపాదన: అమెరికన్ల ఉద్యోగాలను తక్కువ జీతాలకు విదేశీయులతో భర్తీ చేయకుండా నిరోధించేందుకు ట్రంప్ ప్రభుత్వం ₹100,000 రుసుమును విధించేందుకు యత్నించింది (అయితే దీనిపై న్యాయస్థానాలు స్టే విధించాయి).అవుట్‌సోర్సింగ్ కంపెనీలపై నిఘా: తక్కువ వేతనాలతో ఐటీ నిపుణులను తీసుకువచ్చే థర్డ్-పార్టీ కాంట్రాక్టింగ్ మరియు ఐటీ అవుట్‌సోర్సింగ్ సంస్థలపై నిఘా, తనిఖీలను పెంచారు. లే-ఆఫ్స్ నిబంధనలు: అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో హెచ్-1బీ వర్కర్లను నియమించుకునే కంపెనీలపై కఠిన ఆడిట్‌లు జరుపుతున్నారు.

భారతీయులకు గడ్డు కాలమేనా..?

ఖచ్చితంగా చెప్పాలంటే, భారతీయులకు మునుపటిలా సులువుగా అవకాశాలు దక్కకపోవచ్చు. దీని ప్రభావం ముఖ్యంగా ఈ క్రింది విధంగా ఉంటుంది.
ఐటీ అవుట్‌సోర్సింగ్ రంగానికి దెబ్బ: భారతీయ ఐటీ దిగ్గజాలు (TCS, Infosys, Wipro వంటివి) తక్కువ వేతన ఆధారిత హెచ్-1బీ వీసాలను పొందడం క్లిష్టంగా మారుతుంది.అత్యున్నత నైపుణ్యాలకే ప్రాధాన్యం: "జీనియస్" లేదా అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులకే ఇకపై ప్రాధాన్యత ఇస్తామని జేడీ వాన్స్ స్పష్టం చేశారు. అధిక జీతాలు, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న భారతీయ ఇంజనీర్లకు ఇప్పటికీ అవకాశాలు ఉంటాయి.ఖర్చులు పెరగడం: వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెరగడం వల్ల అమెరికన్ కంపెనీలు విదేశీయులను ఉద్యోగంలోకి తీసుకోవడానికి సంకోచిస్తాయి. అమెరికా హెచ్-1బీ వ్యవస్థను పూర్తిగా మూసివేయకపోయినా, నిబంధనలు మార్చడం ద్వారా తక్కువ వేతనాల ఆధారిత ఉద్యోగాలను తగ్గించాలని చూస్తోంది. కాబట్టి, కేవలం సాధారణ ఐటీ నైపుణ్యాలపై ఆధారపడకుండా, కృత్రిమ మేధ డేటా సైన్స్ వంటి ఆధునిక రంగాల్లో ప్రతిభను పెంచుకునే భారతీయ నిపుణులకు అమెరికాలో భవిష్యత్తు ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటుంది.

తీర్పు వచ్చే వరకూ ఉపే ఎన్నిక వద్దు

హైదరాబాద్, రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి కలిగిస్తున్న ఖైరతాబాద్ ఉపఎన్నిక వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికైన దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా దివంగత నేత పి. జనార్దన్‌రెడ్డి కుమార్తె పి. విజయారెడ్డి గతంలో దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకూ ఉపఎన్నిక నిర్వహించడం సరికాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల సంఘం ఈసీ తరఫు న్యాయవాది కూడా దీనికి ప్రాథమికంగా అంగీకరించారు. ఈమేరకు, తీర్పు వెలువడేపరకూ ఉపఎన్నిక నిర్వహించబోమంటూ ఈసీ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ మారినట్లు నిరూపణ కావడంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ ఫిరాయింపుల చట్టం ప్రకారం పదవి కోల్పోయిన విషయం తెలిసిందే. ఫలితంగా ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నేపథ్యంలో విజయారెడ్డి పిటిషన్‌తో ఒక్కసారిగా ఈ ప్రక్రియకు బ్రేక్ పడినట్లయింది.ఇదీ నేపథ్యం:2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన విజయారెడ్డి రెండోస్థానంలో నిలిచారు. ఎన్నికల ఫలితంపై విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల అఫిడవిట్, ఫారం-26లో దానం నాగేందర్ తప్పుడు వివరాలు ఇచ్చారని, వాస్తవాలు దాచిపెట్టారని ఆయనను అనర్హుడిగా ప్రకటించి, రెండోస్థానంలో నిలిచిన తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని పేర్కొంటూ హైకోర్టును ఆశ్రయించారు. 2024 జనవరి 20న దాఖలైన ఎన్నికల పిటిషన్.. జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఎదుట విచారణలో ఉంది. ఇటీవల దానం నాగేందర్‌పై వేటు పడటం, ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరగనుందన్న వార్తల నేపథ్యంలో..విజయారెడ్డి తాజాగా గురువారం హైకోర్టు డివిజన్ బెంచ్ ఎదుట పిటిషన్ దాఖలు చేశారు. తన ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు లేదా ఉపఎన్నిక నిర్వహించనున్నట్లు నోటిఫై చేయకుండా ఈసీని అడ్డుకోవాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ రామకృష్ణారెడ్డిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.బీఆర్ఎస్ కేసులో సుప్రీంకోర్టు తీర్పువిజయారెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ వాదనలు వినిపించారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని తాను దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ ఈపీ హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉందని.. అందులో తాను విజయం సాధిస్తే ఓట్లపరంగా రెండోస్థానంలో నిలిచిన తానే ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సదరు ఈపీపై నిర్ణయం వెలువడే వరకు ఖైరతాబాద్ ఉప ఎన్నిక కోసం నోటిఫై చేయకుండా ఈసీని నిలువరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వర్సెస్ తెలంగాణ రాష్ట్ర సమితి అండ్‌అదర్స్ కేసులో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రస్తుత సందర్భానికి వర్తిస్తుందన్నారు. తమ ఈపీపై తీర్పు వచ్చే వరకూ ఖైరతాబాద్ స్థానాన్ని సాధారణ ఖాళీగా ప్రకటించడానికి, ఉప ఎన్నిక నిర్వహించడానికి వీల్లేదని పేర్కొన్నారు. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయి స్పందిస్తూ..పిటిషనర్ వాదనతో తాము ప్రాథమికంగా ఏకీభవిస్తున్నామన్నారు. ఎలక్షన్ పిటిషన్‌పై తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నోటిఫికేషన్ ఇవ్వబోమన్నారు వాదనలు విన్న ధర్మాసనం..ఈపీపై ఫలితం తేలేవరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయబోమని పేర్కొంటూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 6న వాయిదా వేసింది.

హీరో పైలట్ స్మిత్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్..

షైదుబాయ్ విమానంలో కాక్‌పిట్‌లో ప్రాణాపాయ దాడిని ఎదుర్కొని, 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ధైర్య సాహసాలను మనస్ఫూర్తిగా ప్రశంసించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన కెప్టెన్ స్మిత్ సాహసాన్ని, ఆయన చూపిన సమయస్ఫూర్తిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్.. విమానంలో జరిగిన భయానక ఘటన గురించి ప్రధానికి వివరించారు. మత ఛాందసవాదిగా భావిస్తున్న కో-పైలట్ దాడిని ఎదుర్కొనే ధైర్యం తనకు ఎలా వచ్చిందో తెలిపారు. అంతకుముందు గురువారం కూడా ప్రధాని మోదీ.. స్మిత్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆయన సాహసాన్ని కొనియాడారు. భారత ప్రభుత్వం, విదేశాంగ మిషన్లు పైలట్‌కు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నాయని ప్రధాని వారికి భరోసా ఇచ్చారు. ఆరోగ్యం నిలకడగా ఉంది: భారత రాయబారిప్రస్తుతం యూఏఈలోని ఆసుపత్రిలో కోలుకుంటున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. యూఏఈలో భారత రాయబారి దీపక్ మిట్టల్.. స్మిత్ మచ్చర్‌ను, ఆయన కుటుంబాన్

పేర్ని నానికి దారెటు...

విజయవాడ, మచిలీపట్నం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పేర్ని నాని ప్రదర్శించిన అసహనం, ఆయన చేసిన వ్యాఖ్యలు నానిలో ఆశలు అడుగంటిపోయిన తీరును స్పష్టం చేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో సొంత సామాజిక వర్గానికి, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయలేదనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి బలంగా వినిపిస్తూండటంతో ఆయన తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. సమావేశంలో నిలదీతలు ఎదురవడంతో, ఎమ్మెల్యేలకు కులాలు ఏంట్రా? అంటూ ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యలు సొంత పార్టీ వర్గాల్లోనే చర్చకు దారితీశాయి.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సామాజిక సమీకరణాలను బలంగా ఉపయోగించుకున్న నాయకుడే ఇప్పుడు ఎమ్మెల్యేలకు కులాలేంటి అని మాట్లాడాల్సి రావడం వెనుక ఉన్న నైరాశ్యాన్ని చూపిస్తోంది. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మచిలీపట్నంలో కాపు సామాజిక వర్గానికి గానీ, క్షేత్రస్థాయి కార్యకర్తలకు గానీ ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదనే అసంతృప్తి కేడర్‌లో నెలకొంది. దానికి సమాధానం చెప్పలేక, భావోద్వేగపూరిత వ్యాఖ్యలతో కార్యకర్తల గళాన్ని అణచివేసే ప్రయత్నం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సొంత కేడర్ నుంచి వచ్చిన ప్రశ్నల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రస్తుత మంత్రి కొల్లు రవీంద్రపై ఆరోపణలు గుప్పించారన్న విమర్శలు వస్తున్నాయి. టీడీపీలో పదవులు అమ్ముకుంటున్నారని, తాను మాత్రం కష్టపడిన వారికే గుర్తింపునిచ్చానని పేర్ని నాని చెప్పుకొచ్చినప్పటికీ, అది ప్రత్యర్థిపై నెపం నెట్టే ప్రయత్నంగానే కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్థానికంగా టీడీపీ కూటమి బలంగా పుంజుకోవడం, మంత్రిగా కొల్లు రవీంద్ర దూకుడు ప్రదర్శిస్తుండటంతో వైసీపీ నేతలు ఆత్మరక్షణలో పడ్డారనే సంకేతాలు ఈ సమావేశం ద్వారా స్పష్టమయ్యాయి.ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తన కుమారుడు పేర్ని కిట్టు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోవడం కూడా నానిని మరింత ఇబ్బందికి గురిచేస్తోందనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడంలో నాయకత్వం విఫలమవుతోందని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో పేర్ని నాని వ్యవహరించిన తీరు భవిష్యత్ రాజకీయాలపై చేతులెత్తేసిన భావనను కలిగిస్తోందని, నియోజకవర్గంలో పట్టు నిలుపుకోవడం వైసీపీకి పెను సవాలుగా మారిన సూచనలు కనిపిస్తున్నాయి.

బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ తో ఒప్పందం చేసుకున్నాయి. హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు, జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ప్రతినిధులు ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ రెండు సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్ కు సహకారం అందిస్తాయి. నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి , సీఈఓ అనిల్ బాబు తో కలిసి రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు.వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ ప్రతినిధి డి. సుమంత్ , వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు అందించారు.ఒక మంచి కార్యక్రమానికి నిధులు అందించి సహకరించడానికి ముందుకు వచ్చిన సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామిజీ తో పాటు ఇతర ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వచ్చే డిసెంబర్ 9 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి సెంట్రలైజ్డ్ కిచెన్లను ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ . రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. నవంబర్ 30వ తేదీలోగా ఈ కిచెన్ల ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని, విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల కేలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని చెప్పారు.బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్‌ను అందించే విధంగా చూడాలని, జీవితకాలం కొనసాగించాల్సిన ఈ కార్యక్రమం కాబట్టి సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సూచించారు.

భారతీయులకు అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా జాంజిబార్

భారతీయ కొనుగోలుదారులకు జాంజిబార్ లోని రియల్ ఎస్టేట్ అవకాశాలను పరిచయం చేసేందుకు ఫ్లోటాన్ ఆఫ్రికా లిమిటెడ్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, తెలంగాణకు చెందిన పెట్టుబడిదారులకు జాంజిబార్ లోని రియల్ ఎస్టేట్, హాలిడే హోమ్స్, లైఫ్ స్టైల్ లివింగ్, పెట్టుబడి అవకాశాలను చేరువ చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. హిందూ మహాసముద్రంలోని ప్రశాంతమైన, సుందరమైన దీవుల్లో జాంజిబార్ ఒకటని, భారతదేశం నుంచి సుమారు 8 నుంచి 10 గంటల ప్రయాణ దూరంలో ఉందని తెలిపారు. పర్యాటక రంగంతో పాటు రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కూడా జాంజిబార్ లో అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తీరప్రాంత జీవనశైలికి అనుగుణంగా ఆధునిక నివాసాలను అందించడంతో పాటు, పెట్టుబడిదారులకు వివిధ రకాల రియల్ ఎస్టేట్ అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొంది. తెలంగాణకు చెందిన పారిశ్రామికవేత్త సప్నా బ్రహ్మరౌతు జాంజిబార్లోని రియల్ ఎస్టేట్ అవకాశాలను భారతీయ కొనుగోలుదారులకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఆఫ్రికాలో వ్యాపార అనుభవంతో పాటు టాంజానియా, జాంజిబార్లో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల్లో సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది.

సిరిసిల్ల జిల్లాలో విషాదం..

గంభీరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గంట దేవయ్య ? లక్ష్మి దంపతులు శుక్రవారం వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. దేవయ్య, లక్ష్మి దంపతులు గ్రామ శివారున గల కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యప్తు చేపట్టారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు.. విద్యుత్ ఉద్యోగుల సేవా కార్యక్రమం

హైదరాబాద్ :ప్రజల ఇళ్లకు విద్యుత్ వెలుగులు అందించే టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు సామాజిక సేవలోనూ తమ మానవీయతను చాటుతున్నారు. ఉద్యోగుల స్వచ్ఛంద విరాళాలతో నడుస్తున్న టీజీఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు నిరంతరం చేయూత అందుతోంది. నెలకు కనీసం రూ.50 నుంచి ఉద్యోగులు విరాళాలు అందిస్తుండగా.. సమిష్టిగా ప్రతి నెలా సుమారు రూ.5.60 లక్షల నిధులు సమకూరుతున్నాయి. తెలంగాణలోని 18 జిల్లాల్లో 27 సేవా సంస్థలకు నెలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం.. చిన్న సహాయం కూడా ఒకరి జీవితంలో పెద్ద మార్పు తీసుకురాగలదనే సందేశాన్ని ఇస్తోంది. ప్రజల ఇళ్లకు నిరంతరం విద్యుత్ వెలుగులు అందించడం ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) ఉద్యోగుల వృత్తిపరమైన బాధ్యత. అయితే.. వారి సేవ అక్కడితో ఆగిపోవడం లేదు. సమాజంలో తమ చుట్టూ ఉన్న ఆపన్నుల జీవితాల్లోనూ వెలుగులు నింపాలన్న మానవీయ ఆలోచనతో ఉద్యోగులు మరో అడుగు ముందుకు వేస్తున్నారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని స్వచ్ఛందంగా పంచుకుంటూ.. అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు. ఈ సేవా భావానికి ప్రతిరూపమే 'టీజీఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్'. ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా భాగస్వాములై నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్ ద్వారా అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు ప్రతి నెలా ఆర్థిక సహాయం అందుతోంది.

రూ.50తో మొదలైన చేయూత.. లక్షల్లోకి

సేవ చేయాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఉండాల్సిన అవసరం లేదన్న సందేశాన్ని టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు తమ ఆచరణతో చూపిస్తున్నారు. ప్రతి ఉద్యోగి నెలకు కనీసం రూ.50 నుంచి తమకు వీలైన మొత్తాన్ని స్వచ్ఛందంగా విరాళంగా అందిస్తున్నారు. ఒక్కొక్కరి సహాయం చిన్నదిగా కనిపించినా.. అందరి భాగస్వామ్యం కలిసినప్పుడు అది పెద్ద ఆసరాగా మారుతోంది.ఉద్యోగుల సమిష్టి సేవాభావంతో ప్రతి నెలా సుమారు రూ.5.60 లక్షల నిధులు సమకూరుతున్నాయి. ఈ మొత్తాన్ని అవసరంలో ఉన్నవారికి, సేవా సంస్థలకు అండగా నిలిచేందుకు వినియోగిస్తున్నారు.

18 జిల్లాలు.. 27 సేవా సంస్థలకు చేయూత

తెలంగాణలోని 18 జిల్లాల పరిధిలో పనిచేస్తున్న 27 స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రతి నెలా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అనాథ బాలబాలికల సంరక్షణ, వృద్ధాశ్రమాల నిర్వహణ, దివ్యాంగుల సంక్షేమం, పేద విద్యార్థుల విద్యాభ్యాసం, మహిళా సాధికారత, మానసిక దివ్యాంగుల సంరక్షణ వంటి విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న సంస్థలకు ఈ సహాయం ఉపయోగపడుతోంది.ఒక సంస్థకు అందించే రూ.20 వేల సహాయం కేవలం ఒక మొత్తం కాదు.. దాని వెనుక ఎన్నో ఉద్యోగుల చిన్నచిన్న త్యాగాలు, సేవ చేయాలన్న పెద్ద మనసు ఉన్నాయి. ఆ నిధుల ద్వారా ఒక విద్యార్థి చదువు కొనసాగవచ్చు.. ఒక వృద్ధుడికి భరోసా దొరకవచ్చు.. ఒక అనాథకు ఆశ్రయం లభించవచ్చు.. ఒక దివ్యాంగుడి జీవితంలో కొత్త ఆశ చిగురించవచ్చు.

సేవలోనూ పారదర్శకతకు ప్రాధాన్యం

సామాజిక సేవతో పాటు నిధుల వినియోగంలో పారదర్శకతకు కూడా ట్రస్ట్ ప్రాధాన్యం ఇస్తోంది. సహాయం కోరే స్వచ్ఛంద సంస్థలు చట్టబద్ధంగా రిజిస్టర్



అయి ఉండటంతో పాటు ఆదాయపు పన్ను చట్టంలోని 12ఏ, 80జీ నిబంధనలను కలిగి ఉండాలనే నిబంధనలను పాటిస్తోంది. క్షేత్రస్థాయిలో నిజాయితీగా సేవలందిస్తున్న సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నిధుల వినియోగంపై స్పష్టత ఉండేలా చర్యలు తీసుకుంటోంది.ప్రజల సొమ్ముతో పనిచేసే సంస్థగా సామాజిక బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం వంటి విలువలకు ప్రాధాన్యం ఇవ్వడంలో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి చొరవ కూడా కీలకంగా నిలుస్తోంది.

'నేను' కాదు.. 'మనం' అనే ఆలోచన

ఈ కార్యక్రమంలో అసలైన ప్రత్యేకత ఉద్యోగుల సమిష్టి భాగస్వామ్యం. ఒక్క వ్యక్తి పెద్ద మొత్తంలో సాయం చేయడం కంటే.. వందలాది మంది తమకు తోచినంత మొత్తాన్ని నిరంతరం అందించడం ద్వారా ఒక సామూహిక సేవా ఉద్యమంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు.ఇది ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థలు, ఉద్యోగ సంఘాలకు కూడా ఒక ఆలోచనను అందిస్తోంది. సేవ చేయడానికి సంపద అవసరం లేదు.. సంకల్పం ఉంటే చాలు. ప్రతి నెలా మనకు సాధ్యమైన చిన్న మొత్తాన్ని పక్కన పెట్టినా.. అది మరొకరి జీవితంలో పెద్ద మార్పుకు కారణమవుతుంది.

విద్యుత్ వెలుగుల నుంచి.. జీవితాల్లో వెలుగుల వరకు

ఒక సంస్థ గొప్పతనం కేవలం దాని సాంకేతిక సామర్థ్యం, పనితీరు, ఆర్థిక ఫలితాలతోనే నిర్ణయించబడదు. సమాజంలో అవసరంలో ఉన్నవారి పట్ల అది చూపే స్పందన, బాధితులకు అందించే చేయూత, బలహీన వర్గాల జీవితాల్లో తీసుకొచ్చే మార్పు కూడా దాని విలువను చాటుతుంది.ఈ కోణంలో టీజీఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజల ఇళ్లకు విద్యుత్ వెలుగులు పంచే ఉద్యోగుల చేతులే.. నేడు నిరుపేదల జీవితాల్లో ఆశాదీపాలు వెలిగిస్తున్నాయి.ఈ సేవ ఒక్క సంస్థకే పరిమితం కాకుండా.. 'మనకు సాధ్యమైనంత.. అవసరంలో ఉన్నవారికి' అనే ఆలోచనగా ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థలో విస్తరించాలి. ఒకరి చిన్న సహాయం మరొకరి జీవితంలో పెద్ద వెలుగవుతుంది. ఆ వెలుగులు కలిసినప్పుడే సమాజం మరింత మానవీయంగా మారుతుంది.

వెలుగు ఇవ్వడం విద్యుత్ సంస్థ బాధ్యత కావచ్చు.. కానీ వెలుగు అవసరమైన జీవితాన్ని గుర్తించి చేయూతనివ్వడం మానవత్వం. ఆ మానవత్వాన్ని ఆచరణలో చూపుతున్న ఉద్యోగుల సేవాభావం నిజంగా అభినందనీయం.

హింస తప్ప మరేమున్నది?



గత 600 సంవత్సరాలుగా పాశ్చాత్య రాజ్యాల కూటమి తక్కిన ప్రపంచ దేశాలపై హింస సాగించనిది ఎప్పుడు? భూభాగాల కోసం, వనరుల కోసం, బానిసల కోసం, మార్కెట్ల కోసం, ఆధిపత్యాల కోసం. యుద్ధాలు జరిగినప్పుడు, జరగని సమయాలలోనూ. తమ మధ్య జరిగిన పరస్పర ఆధిపత్య యుద్ధాల కోసం కూడా ఇండియా సహా ఇతర దేశాల యువకులను బలవంతంగా సైన్యాలలో చేర్చుకుని బలిపెట్టనిది ఎన్నడు? గత 600 సంవత్సరాల ఘర్షణలు, యుద్ధాలలో ఎన్ని కోట్ల మంది వారి హింస వల్ల బలయ్యారు? వారి దోపిడీల వల్ల ఏర్పడిన కరువు కాటకాలకు, హింసకు బలైనది ఎందరు? వారు ప్రవచించే ప్రజాస్వామ్యమే ఒక వంచన, ఒక హింస కాదా? తమ నిరంతర దోపిడీకి ఒక ముసుగు కాదా? యథాతథంగా ప్రజాస్వామ్య భావన, ఆ వ్యవస్థలు అత్యద్భుతమైనవి. అవి ప్రజలు తమ మేలు కోసం మనస్ఫూర్తిగా కోరుకునేవి. పాశ్చాత్య తత్వవేత్తలు కూడా ఎంతో కూలంకషంగా నిర్వచించినవి.నక్సలైట్లు 'తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం' అని అంటే చాలా విమర్శలు వచ్చాయి. వారిని హింసావాదులన్నారు. అణచివేశారు. నిజమే. ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించేందుకు ప్రజాస్వామికమైన ఓటింగ్ వ్యవస్థ ఉండగా అటువంటి మార్గం అక్కర లేదు. కాని ఒకసారి అంతర్జాతీయ దృశ్యాన్ని చూడండి. ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యమని, అతి శక్తివంతమైన ప్రజాస్వామ్యమని చెప్పుకునే అమెరికా ఏమి చేస్తున్నది? ఇంకా మాట్లాడాలంటే, ఆధునిక ప్రజాస్వామ్యానికే పుట్టినిల్లు అని చాటుకునే బ్రిటన్ మొదలుకొని, పలు యూరోపియన్ రాజ్యాలు గత 600 సంవత్సరాలుగా చేస్తున్నదేమిటి? తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆయుధాలను సమకూర్చుకోవటం, ఇతరులపై హింస సాగించటం మినహా మరేమున్నది? వారి చరిత్ర యావత్తూ హింసాత్మకమే.ఇప్పటికిప్పుడు మన కళ్ల ముందు ఎంతెంతో జరుగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌ను ఆయుధాలతో బెదిరించక ఒక్క వారమైనా గడవటం లేదు. దాడులు సరేసరి. మొత్తం ఇరాన్ జాతిని, సంస్కృతిని రాత్రికి రాత్రి తుడిచిపెట్టగలనని హెచ్చరిస్తుంటారు. తాము యావత్ ప్రపంచంలోనే అతి శక్తివంతులమని, అట్లా తుడిచిపెట్టగల ఆయుధ సంపత్తి తమకుందని తరచు గుర్తు చేస్తుంటారు. హింస తప్ప మరేమున్నది?ఇరాన్ ప్రజాస్వామికంగా ముందుకు వచ్చి, శాంతియుత అవగాహన కోసం చర్చలకు కూర్చుంటుంది. చర్చలు సాగుతుంటాయి. అవి సంతృప్తికరంగా పురోగమిస్తున్నట్లు మధ్యవర్తులు ప్రకటిస్తారు కూడా. అంతలో అకస్మాత్తుగా, చర్చల మధ్యలోనే, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి టెహ్రాన్‌పై బాంబులు వేస్తాయి. ఇరాన్ అధినేతను కుటుంబంతోపాటు పొట్టన పెట్టుకుంటాయి. ప్రపంచం నిర్ఘాంతపోతుంది. తమ చర్యకు కారణమేమిటో ఆ రెండు దేశాలు వివరించవు. హింస తప్ప మరేమున్నది?కారణాలపై మీడియా ఊహాగానాలు చేస్తుంది. అధికారిక వర్గాల సమాచారమంటూ కూపీలు లాగుతుంది. యుద్ధ నిపుణులు, రాజకీయ పండితులు విశ్లేషణలు చేస్తారు. చర్చలు, ప్రజాస్వామికమైన పరిష్కారాలు అసలు ఇజ్రాయెల్‌కు ఇష్టం లేదంటారు. వెనిజులా అధ్యక్షుడిని, ఆయన భార్యను అర్ధరాత్రి సైనిక ఆపరేషన్ జరిపి కొన్ని వందల మందిని కాల్చి చంపి, అపహరించుకుపోయినందున అక్కడి ప్రభుత్వం లొంగిపోయిన తరహాలో, ఇరాన్ అధినేత హత్యతో అక్కడి వ్యవస్థ కూడా లొంగిపోగలదన్న వ్యూహాన్ని ఇజ్రాయెల్ రచించి, ట్రంప్‌ను మెప్పించి, ఆ విధమైన దాడి జరిపారని తేల్చి చెప్పుతారు. దీనంతటిలో హింస తప్ప ఇంకేమున్నది?అణ్వాస్త్రాలు వేల కొద్ది అమెరికా వద్ద ఉంటాయి. వంద వరకు ఇజ్రాయెల్ వద్ద ఉంటాయి. మరి కొన్ని వందలు నాటో కూటమి దేశాలకు ఉంటాయి. వీరందరి మిత్రదేశాలు అనేకం శాంతియుత వినియోగం కోసం అణు పరిశోధనలు జరుపుతుంటాయి. వారందరికి వీరు సహకరిస్తుంటారు. ఇటీవలనే సౌదీ అరేబియాకు అటువంటి సహాయ ప్రతిపాదన చేస్తారు. కాని ఇరాన్‌కు మాత్రమే ఎటువంటి అవకాశమూ ఉండరాదంటారు. అణ్వాయుధాలను కాదనటం సరేసరి. శాంతియుత ఉపయోగానికి సైతం వీలు లేదంటారు. అక్కడ తమకు అనుకూలుడైన రాజు పాలించినప్పుడు అణు రియాక్టర్లు అందజేసింది తామే. కాని స్వతంత్రంగా వ్యవహరించే పాలకులు రావటంతో అన్ని సూత్రాలు తలకిందులవుతాయి. తమ ప్రణాళిక ఆయుధాల ఉత్పత్తి కాదని కొత్త ప్రభుత్వం పదే పదే ప్రకటిస్తుంది. అణ్వాయుధ నిరోధక ఒప్పందంపై (ఎన్‌పిటి) ఇజ్రాయెల్ సంతకం చేయకున్నా తాను చేస్తుంది. అణు పరిశోధనా కేంద్రాలను తరచు తనిఖీ చేసేందుకు అంతర్జాతీయ అణు పరిశోధనా సంస్థ (ఐఎఇఎ) ఇన్‌స్పెక్టర్లను అనుమతిస్తుంది. అణ్వాయుధాల వంటి సామూహిక హనన ఆయుధాల తయారీ ఇస్లాం కు విరుద్ధమని, కనుక వాటి ఉత్పత్తి జరపరాదని తమ ప్రభుత్వానికి ఖమేనీ ఏకంగా ఒకటికి రెండు సార్లు ఫత్వాలు జారీ చేస్తారు. ఏదిఏమైనా సరే. ఇరాన్ ఉన్నది తమ ఆదేశాల మేరకుగాక స్వతంత్రంగా వ్యవహరించే ప్రభుత్వం. అక్కడి అపారమైన చమురు, గ్యాస్ నిల్వలను తమ కంపెనీలకు అప్పగించేది కాదు. కనుక నూటొక్క సాకులు వెతికి దాడులు సాగించవలసిందే. ఇందులో అడుగడుగునా హింస గాక మరేమి కనిపిస్తున్నది?ఇరాన్ అమెరికాను ఎప్పుడూ ఏమీ చేయలేదు. అక్కడి ప్రజలు తమ ఇంధన వనరులు తమకు కావాలని కోరుకుని బ్రిటిష్ కంపెనీల అధీనంతో ఉండిన వాటిని 1953లో స్వాధీనపరచుకున్నారు. అది బ్రిటిష్ వ్యతిరేక చర్యే తప్ప అమెరికా వ్యతిరేకమైనది కాదు. అయినప్పటికీ అమెరికన్ సిఐఎ వారు బ్రిటన్‌తో చేతులు కలిపి ఆ ప్రభుత్వాన్ని కూలదోశారు. హింసను రెచ్చగొట్టారు. అది సహించని ప్రజలు, తిరిగి అధికారాన్ని వశపరచుకున్న రాజును పదగొట్టారు. అప్పటి నుంచి మొదలైన అమెరికన్ పాశ్చాత్య కూటమి కుట్రలు నేటికీ కొనసాగుతున్నాయి. చేయని దాడులు, విధ్వంసాలు లేవు. వేలకు వేల మంది పౌరుల ప్రాణాలు తీశారు. నేటికీ అదే పని చేస్తున్నారు. తమ షరతులకు అంగీకరించట్లయితే ఎంత కాలమైనా విధ్వంసం సాగిస్తామంటున్నారు. ఎన్ని తరాల నాయకులనైనా హతమార్చగలమని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. దీనినంతా ఏమంటారు హింసగాక?ఈ దుర్మార్గమంతటిలో బలి అవుతున్న పాలస్తీనా మాటేమిటి? అది ఒక స్వతంత్ర దేశం. అక్కడ రెండవ ప్రపంచ యుద్ధం వరకు ఇజ్రాయెల్ అనేది లేదు. అపుడు పాశ్చాత్యులు కొత్తగా సృష్టించారు. అందుకోసం పాలస్తీనాను విభజించారు. పాలస్తీనా, ఇజ్రాయెల్ రెండు స్వతంత్ర దేశాలుగా పక్కపక్కనే ఉంటాయన్నారు. ఐక్యరాజ్య సమితిలో తీర్మానం కూడా చేశారు. అప్పటి నుంచి దశాబ్దాలుగా జరుగుతున్నదేమిటి? పాలస్తీనా కొనసాగుదల ఇజ్రాయెల్‌కు ఇష్టం

నువ్వు నల్లమల పులికాదు.. నువ్వు చంద్రబాబు దగ్గర పిల్లి

హైదరాబాద్,ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ అన్నదాతలు గోస పడుతున్నారు. ఆరు గంటలు కూడా కరెంట్ వస్తలేదని అవస్థలు పడుతున్నరు. మీరు మా పక్షాన ఈ ప్రభుత్వంపై కొట్లాడాలె అని మేము ఎక్కడికి వెళ్లిన కోరుతున్నరు. రైతుబంధు వస్తలేదు, కరెంట్ వస్తలేదు, యూరియా దొరుకుతలేదు అని కంటతడి పెడుతున్నరని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఫోన్ కొడితే యూరియా పొలం వద్దకు వచ్చేదని చెబుతున్నరు. కేసీఆర్ ఆనాడే చెప్పారు. మోసపోకండి.. మోసపోతే.. గోసపడ్తం అని.. ఇవాళ అన్నివర్గాల ప్రజలు గోస పడుతున్నరు. పదేళ్లు అయ్యింది కదా, కొత్తవాళ్లను చూద్దాం అని అనుకోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. 50ఏళ్లు ఏ కాంగ్రెస్ రైతులను సావగొట్టిందో అదే కాంగ్రెస్ మళ్లీ వచ్చి నెత్తి మోద కూర్చున్నది. రేవంత్ రెడ్డి ఆనాడే స్పష్టంగా చెప్పిండు.. వెనకటి రోజులు మళ్ల తెస్త అన్నడు. తెచ్చి చూపెట్టిండు, రైతులకు కన్నీళ్లు తెచ్చిండు. సాగునీటి లేని రోజులు, కరెంట్ రాని రోజులు తెచ్చిండు. ప్రజలు మోసం చేసేటోళ్లనే నమ్ముతరు అని ఆనాడే రేవంత్ రెడ్డి చెప్పిండు. సెక్రెటేరియట్ కింద సొరంగం తవ్వుతున్నరు అని దివానా మాటలు మాట్లాడిండు. కేసీఆర్ పెద్ద రాజభవనం కడుతున్నరు, అందులో బంగారు బాత్ రూంలు ఉన్నై అన్నడు. ఇప్పుడు అందులో ఎవరు ఉంటున్నరో మీ అందరికీ తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చే 80 వేల కోట్లు. లక్ష కోట్లు అవినీతి చేసిండ్రు అని చిల్లర మాటలు మాట్లాడిండు. ఆయన అబద్దాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలని అన్నారు.

కాళేశ్వరం మీద కమిషన్ వేసినవ్.. తుస్సుమన్నది కరెంట్ కొనుగోళ్ల మీద కమిషన్ వేసిండు.. తుస్సుమన్నది ఫార్ములా ఈ రేసు మీద కమిషన్ వేసిండు.. అది తుస్సు మన్నది. ఈ బ్యాంకులో నుంచి ఆ బ్యాంకులోకి పైసలు పంపినం.. దానిపై వేసిన విచారణ కూడా తుస్సుమన్నది. ప్రజల మనసు ఖాళీగా ఉంటే, రేవంత్ రెడ్డి చెప్పిన హామీలు గుర్తుకొస్తాయా.. 420 హామీలు ఏమైనై, గ్యారెంటీలు ఏమైనై అని ప్రజలు నిలదీస్తరని అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నడు. ప్రజల మనసులో ఏదైనా నాటాలె, ఆరు నెలలు దుకాణం నడపాలె.. అని చూస్తున్నడని అన్నారు. సిరిసిల్లకు నిన్న ముఖ్యమంత్రి వచ్చిండు. బీఆర్ఎస్ హయాంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగిపోయినై. కాంగ్రెస్ హయాంలో మళ్లీ 35 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నరు. ఉన్న బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఆగిపోయినై, పిల్లల స్కూలు యూనిఫారమ్ ఆర్డర్లు ఆపేసిండు. చనిపోయిన చేనేత కార్మికులకు 10 లేదా 20 లక్షల పరిహారం ప్రకటిస్తడని ఆశించినా.. కానీ ఏం ప్రకటన లేదు. ఆగిపోయిన నేతన్న

ఈ రెండు రాష్ట్రాల్లో ఓవర్ హాలింగ్ : నూతన పీసీసీ అధ్యక్షుల నియామకం

న్యూఢిల్లీ,వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి పూనుకుంది కాంగ్రెస్ పార్టీ. ఉత్తరప్రదేశ్, పంజాబ్ కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రౌండ్ లెవెల్‌లో పార్టీని బలోపేతం చేయడం, ఎన్నికల వ్యూహాలను పకడ్బందీగా అమలు చేయడానికి ఈ మార్పులు చేసింది.ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొత్త సారథిగా సీనియర్ శాసనసభ్యురాలు ఆరాధన మిశ్రా మోనా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న అజయ్ రాయ్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. ఆరాధన మిశ్రా.. సీనియర్ కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ ప్రమోద్ తివారీ కుమార్తె. ప్రస్తుతం యూపీ అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా వ్యవహరిస్తోన్నారు. రాష్ట్రంలో పార్టీ గమనాన్ని మార్చే అత్యంత కీలక బాధ్యతలను అధిష్ఠానం ఆమెకు అప్పగించింది.ఆరాధన మిశ్రాతో పాటు యూపీలో మరికొన్ని నియామకాలు జరిగాయి. లోక్‌సభ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌ను యూపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. దేవేందర్ నిషాద్, ఆలోక్ ప్రసాద్‌ను సీనియర్ వైస్ ప్రెసిడెంట్లుగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆరాధన మిశ్రా యూపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చౌదరి వీరేంద్ర సింగ్‌ను కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా అధిష్ఠానం నియమించింది.ఇక పంజాబ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ ఊహించని మార్పు చేపట్టింది. భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్, జలంధర్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే పర్గత్ సింగ్‌ను పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీపీసీసీ) నూతన అధ్యక్షుడిగా నియమించింది. 2022 నుంచి పంజాబ్ కాంగ్రెస్ సారథిగా



కొనసాగుతున్న అమరీందర్ సింగ్ రాజా వారింగ్ స్థానంలో పర్గత్ సింగ్ పగ్గాలు చేపట్టనున్నారు. పంజాబ్ రాజకీయాలలో పట్టు సాధించడానికి క్రీడా స్ఫూర్తితో ప్రజాదరణ పొందిన పర్గత్ సింగ్ నాయకత్వం ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ నియామకం జరిగిన వెనువెంటనే రాజా వారింగ్ తన పదవికి రాజీనామా చేశారు. పర్గత్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్నేళ్లుగా పీపీసీసీ అధ్యక్షుడిగా రాజా వారింగ్ అందించిన సేవలను పార్టీ అధికారికంగా అభినందించింది. పంజాబ్ కమిటీలో మిగిలిన వర్కింగ్ ప్రెసిడెంట్లు, వివిధ ఎన్నికల కమిటీల చైర్మన్లు తమ పాత బాధ్యతల్లోనే యథావిధిగా కొనసాగుతారని కాంగ్రెస్ వివరించింది. ఈ తాజా పునర్వ్యవస్థీకరణతో అటు ఉత్తరప్రదేశ్, ఇటు పంజాబ్ రెండు కీలక రాష్ట్రాల్లో కాంగ్రెస్ సమరోత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగుతోంది.

దేశంలో అస్థిరత్వానికి కుట్ర - కాక్రోచ్‌లే ఆయుధం?

న్యూఢిల్లీ,భారతదేశం ప్రపంచ ఆర్థిక వేదికపై శరవేగంగా ఎదుగుతూ అగ్రరాజ్యాలతో పోటీపడుతున్న వేళ, అంతర్గత భద్రతను, స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు పరోక్ష యుద్ధాలు సరికొత్త రూపాలు సంతరించుకుంటున్నాయి. ఇటీవల కాలంలో యువతను రెచ్చగొట్టి వీధుల్లోకి తెచ్చే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి. డిజిటల్ మాధ్యమాల్లో కృత్రిమంగా సృష్టించే ఈ అగ్రహావేశాలు సహజసిద్ధమైనవి కావని, వీటి వెనుక వ్యూహాత్మక అదృశ్య హస్తాలు పనిచేస్తున్నాయనే అనుమానాలు జాతీయ భద్రతా వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

పొరుగు దేశాల్లో పెట్టిన చిచ్చు లాంటిదే భారత్‌లోనూ పెడుతున్నారా?

మన సరిహద్దు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లలో చోటుచేసుకున్న రాజకీయ విపరిణామాలు, హింసాత్మక తిరుగుబాట్లను లోతుగా పరిశీలిస్తే ఒక నిర్దిష్టమైన ప్యాటర్న్ కనిపిస్తుంది. ఆయా దేశాల్లో మొదట సామాజిక మాధ్యమాల ద్వారా యువతలో వ్యవస్థలపై తీవ్రమైన విద్వేషాన్ని నూరిపోసి, చిన్న చిన్న నిరసనలను కార్చిచ్చులా మార్చి ప్రభుత్వాలను కుప్పకూల్చారు. శ్రీలంకలో అధ్యక్ష భవనం ముట్టడి అయినా, బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారి షేక్ హసీనా నిష్క్రమణకు దారితీయడం అయినా.. వాటన్నింటి వెనుక స్థానిక సమస్యల కంటే అంతర్జాతీయ శక్తుల భౌగోళిక-రాజకీయ ప్రయోజనాలే ఎక్కువగా ఉన్నాయన్నది బహిరంగ రహస్యం. అదే తరహా అశాంతిని, గందరగోళాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలోనూ పునరావృతం చేయాలనే పక్కా స్కెచ్ నడుస్తోందనే విశ్లేషణలు బలం పుంజుకుంటున్నాయి.

ఆయుధంగా మారిన కాక్రోచ్‌లు

అత్యాధునిక అల్గారిథమ్స్, విస్తృతమైన డిజిటల్ ఫుండింగ్ , విదేశీ సర్వర్ల నుంచి నడిచే పీఆర్ ఏజెన్సీల వ్యవస్థాగత మద్దతు లేకుండా ఇలాంటి ట్రెండ్‌లు రాత్రికి రాత్రే దేశవ్యాప్త ప్రభావం చూపడం అసాధ్యం. సాంప్రదాయ నిరసనలకు భిన్నంగా, నిర్దిష్టమైన నాయకత్వం లేకుండా కేవలం వర్చువల్ నెట్‌వర్క్‌ల ఆధారంగా పనిచేసే ఇలాంటి సమూహాలు అంతర్జాతీయ శక్తులకు సులభమైన పావులుగా మారుతున్నాయి. దేశ ఆర్థిక ఎదుగుదలను దెబ్బకొట్టడం, విదేశీ పెట్టుబడులు రాకుండా అనిశ్చితిని సృష్టించడం, అంతర్జాతీయ వేదికలపై భారత



ప్రజాస్వామ్య ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా సరిహద్దుల ఆవల నుంచి ఈ ప్రచారాలకు భారీగా నెట్‌వర్క్ సహకారం అందుతోందనే విమర్శలు ఉన్నాయి.

దేశాన్ని దెబ్బతీసేలా రాజకీయాలు చేయకూడదు!

భారత రాజ్యాంగం పౌరులకు శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కల్పించింది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయం, పాలసీలపై విమర్శలు అత్యంత సహజం , ఆమోదయోగ్యం. కానీ, నిరసనల ముసుగులో ప్రజాజీవనాన్ని స్తంభింపజేయడం, ప్రజలను రెచ్చగొట్టి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఉసిగొల్పడం ఏ ప్రజాస్వామ్య నియమాలకూ సరిపడదు. యువత తమ వ్యక్తిగత సమస్యలను లేదా అగ్రహాన్ని ఇతరుల వ్యూహాత్మక రాజకీయ ఎజెండాలకు ఆయుధంగా మార్చుకోకుండా అప్రమత్తంగా ఉండాలి. భారత్ ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా, లేదా ఈ విచ్ఛిన్నకర శక్తుల ప్రణాళికలు ఫలించి దేశంలో పెద్దఎత్తున అశాంతి చెలరేగితే అంతిమంగా లబ్ధి పొందేది విదేశీ శక్తులే. ఇప్పటికే ఇరుగుపొరుగు దేశాలు రాజకీయ, ఆర్థిక సంక్షోభాల్లో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, ఆ జాబితాలోకి భారతదేశం కూడా చేరే ప్రమాదం పొంచి ఉంది. విదేశీ ప్రయోజనాల కోసం స్వదేశంలో చిచ్చుపెట్టే ఈ నిశ్శబ్ద యుద్ధాన్ని తిప్పికొట్టడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. సోషల్ మీడియా మాయాజాలంలో చిక్కుకోకుండా యువతరం జాతీయ ప్రయోజనాలను గుర్తించడమే దేశ సమగ్రతకు చాలా అవసరం.

అమెరికాలో ప్రవాసులకు పీయూష్ గోయల్ భరోసా

షికాగో,ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, ఎలాంటి కష్టాల్లో చిక్కుకున్నా ప్రవాస భారతీయులకు తమ దేశం అండగా నిలుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భరోసా ఇచ్చారు. "మీ వెన్నంటి భారత్ ఉంది" అంటూ అమెరికాలోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. గాంధీ జయంతి సందర్భంగా షికాగోలో పర్యటించిన ఆయన, స్కోకీలోని మహాత్మా గాంధీ స్మారక విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడి ప్రవాస భారతీయులతో మాట్లాడారు. గతంలో యెమెన్, ఉక్రెయిన్ సంక్షోభాల సమయంలో విదేశాల్లోని భారతీయుల భద్రత కోసం ప్రభుత్వం ఎంతగా తపించిందో ఆయన గుర్తుచేశారు. "మీరు ఏ దేశంలో, ఏ పరిస్థితుల్లో ఉన్నా మీ మాతృభూమి మీకు అండగా ఉంటుంది. మీ కుటుంబాలకు, మీ పిల్లలకు తోడుగా నిలుస్తుంది" అని గోయల్ స్పష్టం చేశారు. అమెరికా, భారత్ మధ్య ప్రవాస భారతీయులు ఒక జీవ వారధిలాంటి వారని గోయల్ అభివర్ణించారు. "మీలో ప్రతి ఒక్కరూ అమెరికాలో భారత రాయబారులే" అని ఆయన అన్నారు. ప్రవాస భారతీయులు తాము స్వీకరించిన దేశానికి (అమెరికాకు)

రాయలసీమ బాగుపడడం జగన్ కు ఇష్టం లేదా..



అమరావతి, అదే కోపం.. అదే ప్రయాస.. అదే విషం.. లక్షల కోట్లు వచ్చినప్పటికీ.. రూపురేఖలు మారుతున్నప్పటికీ.. జనాలు హర్షిస్తున్నప్పటికీ జగన్ కు వీసమెత్తు సంతృప్తి కూడా లేదు. పైగా అడ్డగోలు రాతలతో.. తనలో అక్కసు బయట పెట్టుకున్నారు. సొంత మీడియాలో అడ్డగోలుగా ప్రచారం చేయించి తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు.రాయలసీమ ప్రాంతంలో దాదాపు లక్ష కోట్లతో వ్యవసాయాన్ని సుసంపన్నం చేయడానికి కూటమి ప్రభుత్వం సరికొత్త అడుగులు వేసింది. ఏకంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని తీసుకొచ్చింది. మదనపల్లి ప్రాంతంలో రిలయన్స్ భాగస్వామ్యంతో అతిపెద్ద సంస్థ ఏర్పాటుకు శంకుస్థాపన చేసింది. దీని ద్వారా హార్టికల్చర్ విభాగంలో అద్భుతమైన సేవలు రైతులకు అందబోతున్నాయి. అత్యంత విలువైన పంటలు రాయలసీమ ప్రాంతంలో పండబోతున్నాయి. వాస్తవానికి ఈ పరిణామాన్ని ఏ రాజకీయ నాయకుడైనా సరే స్వాగతిస్తారు. పైగా తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే హర్షం వ్యక్తం చేస్తుంటారు. కానీ జగన్ దీనికి పూర్తి భిన్నం.పైగా సొంత మీడియాలో ఈ కార్యక్రమానికి వికృత అర్థం తీసుకొచ్చారు. ఎప్పటి మాదిరిగానే వితండ వాదాన్ని చేశారు.. లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ కాదట, లక్ష అబద్దాలతో చంద్రబాబు పరిపాలన అంట. చంద్రబాబు వ్యవసాయాన్ని గబ్బు పట్టించారట.. ఒకవేళ ఆయనకు అలాంటి ఉద్దేశం ఉండి ఉంటే.. హంద్రీనీవా, గాలేరు, నగరి, సిబిఆర్ వంటి ప్రాజెక్టులను చంద్రబాబు ఎందుకు ఏర్పాటు చేస్తారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఎందుకు నిర్మిస్తారు.

కేసీ కాలువ లిఫ్ట్ ఎందుకు ఏర్పాటు చేస్తారు. ఈ విషయం జగన్ చెప్పనంత మాత్రాన ప్రజలకు తెలియదా.. పైగా అంతటి అంబానీ కుమారుడు చంద్రబాబు కాళ్ళ మీద పడ్డాడు. ఆయన దార్శనికతను కొనియాడాడు. ఆయన ఆధ్వర్యంలో పనిచేయడం గొప్పగా ఉందని చెప్పాడు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఏనాడు కూడా రిలయన్స్ ప్రతినిధులు ఇలాంటి మాటలు మాట్లాడలేదు. పైగా రాజకీయ అవసరాల కోసం మాత్రమే జగన్ ను వాడుకున్నారు. పైగా తన తండ్రి మరణానికి నాడు రిలయన్స్ కారణమంటూ హంగామా చేసిన వైసీపీ నేతలు.. ఆ తర్వాత రిలయన్స్ అధినేత సూచించిన వ్యక్తికి రాజ్యసభ సీటు ఇవ్వాల్సి వచ్చింది. ఇటువంటి డబుల్ డైవర్షన్ పాలిటిక్స్ కు జగన్ కు అలవాటు.. అందువల్లే ఆయన రాయలసీమ బాగుపడుతుంటే ఓర్చుకోలేకపోతున్నారని టిడిపి నాయకులు అంటున్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పాల్గొన్న సమావేశానికి కూడా సరైన కవరేజ్ ఇవ్వకపోతే దాన్ని ఏమనుకోవాలని టిడిపి నేతలు అంటున్నారు. లోపల పేజీలో మామ అనిపించిన వార్తలో కనీసం చంద్రబాబు.. పవన్ కళ్యాణ్.. లోకేష్ ప్రస్తావన లేకుండా చూసుకున్నారని.. ఇటువంటి వ్యక్తులు రాయలసీమ బాగుపడుతుంటే ఎలా ఓర్చుకుంటారని టిడిపి నేతలు ప్రశ్నిస్తున్నారు. జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే.. రాయలసీమ అభివృద్ధి జోరుగా సాగిపోతూ ఉంటుందని.. లక్షల కోట్ల వరద వస్తూనే ఉంటుందని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ లోకి మమత రీ ఎంట్రీ ?

న్యూఢిల్లీ,ఈ రోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభావం లేదు. దానికి కారణం ఎంతో మంది బలమైన నాయకులు కాంగ్రెస్ ని వీడి బయటకు వెళ్లిపోయారు. అలా వెళ్ళిన వారు సొంతంగా ప్రాంతీయ పార్టీలు పెట్టారు, అధికారంలోకి వచ్చారు. తమ రాజకీయాలు తాము సొంతంగా చేసుకుంటూ వెళ్లారు. ఈ ప్రస్థానంలో కాంగ్రెస్ తో కొన్నాళ్ళు విభేదించారు, మళ్ళీ కలిశారు, ప్రస్తుతం మిత్రులుగా కొందరు ఉంటే మరి కొందరు తటస్థులుగా ఉంటున్నారు. అయితే దేశంలో కాంగ్రెస్ తిరిగి తన పూర్వ వైభవం సాధించి కనీసం రెండు వందలకు పైగా ఎంపీలు సాధించే అతి పెద్ద పార్టీగా నిలవాలి అంటే కాంగ్రెస్ ని వీడిన వారు అంతా తిరిగి పార్టీలోకి వచ్చి చేరాలని అంటున్నారు. ఇది కాంగ్రెస్ మేధో మధనంలో కూడా చర్చకు వచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంతో మంది వివిధ సందర్భాలలో మాజీ కాంగ్రెస్ నేతలకు పిలుపు ఇస్తున్నారు.

ఆ ముగ్గురి మీదనే :

దేశంలో ఈ రోజు మూడు పార్టీలు ఉన్నాయి. ఒకటి తృణమూల్ కాంగ్రెస్. రెండవది శరద్ పవార్ నాయకత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్. మూడవది వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్. చిత్రమేంటి అంటే ఈ మూడు పార్టీల పేర్లలోనూ కాంగ్రెస్ ఉంది. అందుకే ఈ పార్టీలను తిరిగి కాంగ్రెస్ గూటికి రమ్మని ఆహ్వానిస్తున్నారు. ఇక మమత విషయం తీసుకుంటే 1998లో ఆమె కాంగ్రెస్ ని వీడారు. ఆమె 1984లో తొలిసారి కాంగ్రెస్ నుంచే ఎంపీ అయ్యారు. ఆ తరువాత కూడా ఎంపీగా అదే పార్టీ తరఫున పనిచేశారు.

ఇబ్బందుల్లో మమత :

అయితే పశ్చిమ బెంగాల్ లోని వామపక్ష ప్రభుత్వం మీద కాంగ్రెస్ గట్టిగా పోరాటం చేయడం లేదని భావించి ఆమె సొంత పార్టీ పెట్టుకున్నారు. దాదాపుగా మూడు దశాబ్దాలుగా తృణమూల్ కాంగ్రెస్ ని విజయవంతంగా నడిపారు. పదిహేనేళ్ల పాటు బెంగాల్ సీఎం గా ఉన్నారు. ఇటీవల ఎన్నికల్లో మాత్రం ఆమె భారీ ఓటమి చవి చూశారు. ఇపుడు పార్టీ కూడా భారీ చీలికతో ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ తో మరింత సఖ్యతను ఆమె చూపిస్తున్నారు. దాంతో ఆమె బయట ఎందుకు కాంగ్రెస్ లోనే చేరిపోవాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు అంతా సూచిస్తున్నారు.



హస్తం బాట పట్టాలని :

ఇదిలా ఉంటే మమతా బెనర్జీ హస్తం పార్టీ బాట పట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి బహిరంగంగానే కోరారు. ఆమె తమకు ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలతో కలిసి కాంగ్రెస్ లో చేరడమే సరైన నిర్ణయం అని ఆయన అంటున్నారు. అంతే కాదు ఆమె పార్టీలో చేరేముందు తనకు ఉన్న భారాన్ని విడిపించుకోవాలని సూచించడం విశేషం. ఆ భారం ఏమిటి అన్నది బయటకు చెప్పకపోయినా మమత మేనల్లుడు టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారని విశ్లేషిస్తున్నారు.

ఆమె వస్తే కనుక :

ఇదిలా ఉంటే మమతా బెనర్జీ ఏడు పదుల వయసు దాటేసి ఉన్నారు. మరో అయిదేళ్ల పాటు బెంగాల్ లో అసెంబ్లీకి ఎన్నికలు లేవు. చూస్తే ఆమె పార్టీ రెండుగా చీలి ఇబ్బంది పడుతున్నారు. దాంతో పార్టీని నడపడం ఒక సవాల్ గా మారుతోంది. దాంతో మమతా బెనర్జీ తిరిగి కాంగ్రెస్ లో చేరితే జాతీయ స్థాయిలో అగ్ర నేతగా ఉంటారని అంటున్నారు. బెంగాల్ లో కాంగ్రెస్ బలపడుతుందని బీజేపీని అలా ఎదుర్కోవడం సులువు అవుతుందని భావిస్తున్నారు. మరి మమత కనుక సంచలన నిర్ణయం తీసుకుంటే అపుడు శరద్ పవార్ ఎన్సీపీ మీద అలాగే ఏపీలో జగన్ వైసీపీ మీద ఒత్తిడి పెరుగుతుందని అంటున్నారు. చూడాలి మరి మమత ఘర్ వాపసీ నినాదాన్ని వంటబట్టించుకుని కాంగ్రెస్ లోకి రీ ఎంట్రీ ఇస్తారా అన్నది.

ఖైరతాబాద్ బరిలో కవిత పార్టీ...



హైదరాబాద్, అక్టోబరు 3 ,ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ వైపు అడుగులు వేసి ఎంపీగా పోటీ చేయడంతో ముంచుకొచ్చిన ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి, తెలంగాణ రక్షణ సేన పేరుతో కొత్త రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కల్వకుంట్ల కవిత.. ఈ ఉపఎన్నిక బరిలో తమ పార్టీ అభ్యర్థిని దించుతామని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎదుర్కొంటున్న తొలి ఎన్నిక కావడంతో, ఖైరతాబాద్ పోరు తెలంగాణ రక్షణ సేనకు తమ ఉనికిని, క్షేత్రస్థాయి ప్రాభవాన్ని చాటుకునే ప్రతిష్టాత్మక పరీక్షగా మారనుంది.ఈ ఎన్నికల్లో కవిత నేతృత్వంలోని పార్టీకి ప్రధాన లక్ష్యం తక్షణమే సీటును కైవసం చేసుకోవడం కాకపోవచ్చు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల త్రిముఖ పోటీ మధ్య తమకంటూ ఒక ప్రత్యేకమైన ఓటు బ్యాంకు, సిద్ధాంతపరమైన స్థానం ఉందని నిరూపించుకోవడమే ఆమె అసలైన పొలిటికల్ ఎజెండాగా కనిపిస్తోంది. బిఆర్ఎస్ నుంచి సస్పెన్షన్, జైలు జీవితం తర్వాత "సామాజిక తెలంగాణా" నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వచ్చిన కవితకు.. హైదరాబాద్ నడిబొడ్డున జరిగే ఈ బైపోల్ ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇస్తూ ఓట్లను రాబట్టగలిగితే, రాబోయే స్థానిక సంస్థలు, అసెంబ్లీ ఎన్నికలకు టీఆర్ఎస్‌ను ఒక ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టే అవకాశం దక్కుతుంది.ఖైరతాబాద్ నియోజకవర్గ భౌగోళిక, సామాజిక సమీకరణాలు పరిశీలిస్తే ఇక్కడ పోటీ అత్యంత విలక్షణంగా ఉంటుంది. బస్తీల్లో ఉండే శ్రామిక వర్గాలు, కాలనీల్లోని మధ్యతరగతి ప్రజలు, హైటెక్ ఉద్యోగులు, ఐటీ ఆధారిత వ్యాపారవేత్తలు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివసిస్తున్నారు. స్థానికంగా మంచి పట్టుండి, ప్రజాదరణ పొందిన బలమైన అభ్యర్థిని బరిలోకి దించగలిగితే తెలంగాణ రక్షణ సేన ప్రధాన పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే కింగ్ మేకర్ గా మారే ప్రభావం చూపుతుంది. ఈ ఉపఎన్నికలో కవితకు అతిపెద్ద ప్లస్ పాయింట్ మహిళా ఓటర్లు. గతంలో తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయడం, మహిళా సాధికారత అంశాలపై పోరాడటం వల్ల తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు మహిళల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఖైరతాబాద్ వంటి అర్బన్ నియోజకవర్గంలో మహిళా ఓటర్ల శాతం అధికంగా ఉండటం వల్ల.. ధరల పెరుగుదల, ఉచిత బస్సు ప్రయాణాల అమలు తీరు, మహిళా భద్రత, స్థానిక సమస్యలపై ఆమె చేసే ప్రచారం మహిళల ఓట్లను ఆకర్షించే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల సాంప్రదాయ మహిళా ఓటు బ్యాంకుకు గండికొట్టడం ఖాయంగా కనిపిస్తోంది.దానం నాగేందర్ పార్టీ మార్పు , రాజ్యాంగబద్ధమైన పదవుల దుర్వినియోగంపై కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరొక పార్టీకి వెళ్లడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే అని ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలను ఒకేసారి ఎండగట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. రాజధాని నగరంలోని విద్యావంతులు, తటస్థ ఓటర్లు ప్రజాస్వామ్య సూత్రాలకు ప్రాధాన్యమిస్తే.. ఈ రాజకీయం కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండింటికీ తలనొప్పిగా మారనుంది. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితాల సరళిని తలకిందులు చేసే శక్తి తెలంగాణ రక్షణ సేనకు ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గెలుపు ఓటముల కంటే కూడా, తాము సాధించే ఓట్ల శాతమే భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో కవిత ఎంతవరకు ప్రభావం చూపగలరనే దానికి ప్రామాణికంగా నిలుస్తుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సైతం కవిత అభ్యర్థిత్వం , వ్యూహాలను తేలిగ్గా తీసుకోలేక, తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కొత్త సమీకరణాలను తెరపైకి తెచ్చే పరిస్థితి ఏర్పడింది.

మామునూర్ ఎయిర్‌పోర్టు పనుల దూకుడుకు బ్రేక్..



మామునూర్ :మామునూర్ ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో మరోసారి జాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. మామునూరు ఎయిర్పోర్ట్ ను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేసి ప్రారంభించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పిస్తున్న వేళ అనుమతుల జాప్యం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి శాపంగా మారింది. రికార్డు సమయంలో భూసేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కి భూమిని అప్పగించినప్పటికీ, అనుమతుల ప్రక్రియలో జాప్యం కొనసాగుతోంది.ప్రధాన అడ్డంకి పర్యావరణ అనుమతి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ - ఈసీ.. ఈ అనుమతి రాకుండా నిర్మాణ పనులు ప్రారంభించడం సాధ్యం కాదు. గతంలో దరఖాస్తు చేసిన కన్సల్టెన్సీ సంస్థ దరఖాస్తును తిరస్కరించడంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. దీంతో అధికారులు జనవరి నెలలో మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయాలని నిర్ణయించుకున్నారు.కొత్త దరఖాస్తు సమర్పించిన తర్వాత పర్యావరణ శాఖ పరిశీలన చేసి మార్చి నెలలోగా ఈసీ మంజూరు చేస్తే, 2027 ఏప్రిల్‌లో నిర్మాణ పనులు ప్రారంభం కావచ్చని అంచనా వేస్తున్నారు.మామునూర్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు చాలా కాలంగా స్థానిక ప్రజల చిరకాల కలగా ఉంది. ఈ ప్రాంతంలో విమానాశ్రయం వస్తే రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, వ్యాపారాలు, పర్యాటకం అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశపడుతున్నారు.భూసేకరణ దశలోనే చాలా సవాళ్లు ఎదురైనా, వేగంగా పూర్తి చేసి ఏఏఐకి అప్పగించడం జరిగింది. అయినా అనుమతుల విషయంలో జరుగుతున్న ఆలస్యం ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది.పర్యావరణ అనుమతి కోసం అనేక అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. ప్రాజెక్టు ప్రభావం, పర్యావరణ సంరక్షణ చర్యలు, స్థానిక పరిస్థితులు వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.అయితే గత దరఖాస్తు తిరస్కరణకు గురి కావటంతో గత దరఖాస్తులో ఏవైనా లోపాలు ఉండి ఉండొచ్చని, కొత్త దరఖాస్తులో వాటిని సరిదిద్దుతామని అధికారులు చెబుతున్నారు. జనవరిలో దరఖాస్తు చేసి, మార్చిలో క్లియరెన్స్ వస్తే ఏప్రిల్‌లో పనులు మొదలుపెట్టే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే త్వరగానే మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం ప్రారంభం అవుతుందని, టెండర్ల ప్రక్రియ చూసి సంతోషపడిన స్థానికప్రజలు పర్యావరణ అనుమతి రాకపోవటంతో నిరాశగా ఉన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణకు స్వీట్ ప్లాస్.. రెస్పాన్స్ అదుర్స్!

ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని అందరూ ఆశిస్తున్నారు. ప్రస్తుతం అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా ముందుకు సాగాలని అధికారులు పూర్తిగా దీనిపై ఫోకస్ పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001. Editor: KOTAGIRI CHANDRA SHEKAR, RNINo. TELTEL/2022/86880, Cell:9440164140